రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

• ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీలో కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, మే 27: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, రైతులకు విక్రయిస్తున్న తీరును, రిజిస్టర్ నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మోసపూరితంగా విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో నాణ్యతపై నియంత్రణ కోసమై విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, నిల్వల వివరాలు, ధరల పట్టికలు పరిశీలించారు. ఖచ్చితంగా ఈ పాస్ ద్వారానే విక్రయించాలని, ఎంఆర్‌పీ ధరకే ఎరువులను విక్రయించాలని లేనిచో కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఎరువులు అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే చర్యలుంటాయన్నారు. ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డీఏపీ తదితర పురుగు నివారణ మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటనెన్స్ చేయాలన్నారు. వ్యవసాయ అధికారుల నిబంధనలను తప్పకుండా దుకాణాదారులు అమలు చేయాలని మండల, గ్రామ స్థాయిలో ప్రత్యేక స్పెషల్ టాస్క్‌ఫోర్స్ కమిటీలు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎటువంటి సందేహాలకైనా స్థానిక వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్‌తోపాటు వ్యవసాయాధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న కలెక్టర్ సంతోష్

పథకాలు చేరువయ్యే విధంగా పర్యవేక్షణ : కలెక్టర్

నాగర్‌కర్నూల్, మే 27: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ బదావత్ సంతోష్ సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. మంగళవారం హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లతో కలిసి వరి సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంసిద్ధతలపై సీఎం వీడియ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయని, గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 64 లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, ఇప్పటి వరకు 90శాతం ధాన్యం సేకరణ పూర్తయిందన్నారు. ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను సీఎం అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారిందని, ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ.12,184 కోట్లు చెల్లించామని చెప్పారు. జూన్ 3నుంచి 20 వరకు 3వ విడత రెవెన్యూ సదస్సులు నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వినియోగించుకోవాలని, 29, 30 తేదీల్లో జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు సంబంధిత జిల్లాలో పర్యటించాలని, జూన్ 1నాటికి పూర్తి నివేదిక అందించాలన్నారు.

వాగ్ధానాలు గాలికి వదిలేసిన ప్రభుత్వం

• సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్ నర్సింహా

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు బాల్‌నర్సింహా

చారకొండ, మే 27: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయకుండా గాలికి వదిలేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్ నర్సింహా అన్నారు. మంగళవారం మండలంలోని చారకొండ, వంగూరు సీపీఐ సమితి మండల మహాసభను ఆ పార్టీ కార్యదర్శి ఏసారపు అశోక్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు సీపీఐ జెండాను ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ వాగ్ధానాలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని చెప్పారు. రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి అరకొరగా చేసి చేతులు దులుపుకొన్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పేదలకు మంజూరు చేయకుండా కాంగ్రెస్ కార్యకర్తలకే మంజూరు చేశారని, అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నేతలు వార్ల వెంకటయ్య, వెంకటేశ్, నేతలు శ్రీనివాసులు, పరుశురాం, గోపాల్, మల్లేశ్, తిరుపతమ్మ, మద్దినారాయణరెడ్డి, మొగిళ్ల శ్రీను, నర్సింహ, జంగయ్య పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం

అచ్చంపేట రూరల్, మే 27: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దేశ్యానాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. శంకర్, సైదులు, నాగరాజు, సయ్యద్, పర్వతాలు, వెంకటయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే పోరాటం

నాగర్ కర్నూల్ రూరల్, మే 27: మండలంలోని కుమ్మెరలో సీపీఐ గ్రామ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సభ్యులు సీతారాములు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర సమితి సభ్యుడు హెచ్ ఆనంద్ పాల్గొని మాట్లాడారు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. గ్రామసభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకొని, గ్రామ శాఖ కార్యదర్శిగా బౌరమ్మ, సహాయ కార్యదర్శిగా కాజాను ఎన్నుకొన్నారు.

ఎరువులను తగ్గిస్తే మంచి దిగుబడులు

మాట్లాడుతున్న కేవీకే కో–ఆర్డినేటర్ ప్రభాకర్

బిజినేపల్లి, మే 27: ఎరువులను తగ్గించి సేంద్రియ వ్యవసాయం చేయాలని, అప్పుడే మంచి దిగుబడి లభిస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం కో–ఆర్డినేటర్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పంటలు వేసే ముందు తప్పనిసరిగ్గా మట్టి నమూనా పరీక్షలు చేసుకోవాలన్నారు. దాని ఫలితం ఆధారంగానే పంటలను సాగు చేయాలన్నారు. పొలాల్లో రైతులు ఎప్పుడు ఒకే పంటను వేయకుండా పంట మార్పిడి చేయాలన్నారు. సేంద్రియ ఎరువులు వాడడంతో నేలసారం పెరిగి మంచి దిగుబడి పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం పంటలకు సోకే చీడపీడల నివారణ గురించి వివరించారు. రాజశేఖర్, నీతి, కల్యాణి, రైతులు ఉన్నారు.

ఆర్డీవో ఆఫీసుకు కార్మికులు

కొల్లాపూర్ రూరల్, మే 27: పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరంలోని కృష్ణానది తీరంలో చేపల వ్యాపారులు వివిధ రాష్ట్రాల నుంచి చేపల వేట కోసం కార్మికులను తీసుకొచ్చి వారికి ఎలాంటి వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించారు. ఈ సమాచారాన్ని నేషనల్ ఆదివాసి సాలిడారిక్ కౌన్సిల్‌కు తెలియజేడంతో వెంటనే వారు స్పందించి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై కలెక్టర్ స్పందించి ఆర్డీవో బన్సీలాల్‌కు కార్మికులను విముక్తికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, తాసీల్దార్ మంగళవారం మల్లేశ్వరం కృష్ణానది తీరానికి వెళ్లి దాదాపు 39మంది కార్మికులను స్థానిక ఆర్డీవో కార్యాలయానికి తీసుకొచ్చారు. వారి వివరాలు సేకరించి సొంత ప్రాంతాలకు పంపడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, నేషనల్ ఆదివాసి సాలిడరిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS
AT MAHABUBNAGAR
Arbitration case No. 379 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
Chikkondra Bachanna S/o Chikkondra Eedanna and Others ...OPPONENTS
NOTICE
1. Chikkondra Bachanna S/o Chikkondra Eedanna, Aged: 52 years, Occ. School Assistant, R/o. H. No. 8-91, Peddapally Village, Telkapally Mandal, Nagarkurnool Dist, Cell No. 9441611601.
2. Suvarna W/o K. Ramulu, Aged: 36 years, Oce: Agriculture Officer, R/o. H. No. 10-64/1, Telkapally (V & M), Nagarkurnool (D), Cell No. 9550409160.
3. K Raju S/o K. Mallaiah, Aged: 47 years, Occ: Agriculture Extension Officer, R/o: H. No. 2-26, Kommatikunta Village, Lingal Mandal, Nagarkurnool Dist, Cell No. 6305970214.
4. A. Shekaraiah S/o A. Bala Lachaiah, Aged: 47 years, Occ: Langugage Pandit Gr-II, R/o. H.No. 2-100/1, Polisetty Village, Balmoor Mandal, Nagarkurnool Dist, Cell No 9666175153.
5. G. Murali Mohan Charyulu S/o G. Shesha Charyulu, aged: 50 years, Occ: School Asst., R/o. H. No. 15-108/15/1/B, Raghvendra Colony, Nagarkurnool Dist, Cell No 9392580804
6. Chand Pasha S/o Balemiya, aged: 40 years, Occ: School Asst, R/o. H.No.3-22, Yendabetla Village & Mandal, Nagarkurnool Dist, Cell No. 7382533297.
7. G. Malaiah Goud S/o G. Venkataiah Goud, aged: 33 Years, Occ: School Asst., R/o. H. No. 1-26, Velgonda Village, Bijinapally Mandal, Nagarkurnool Dist, Cell No. 9441898121 ...Opponents
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabub nagar On 31-05-2025 at 11-30 A.M. for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Rathlavath Bodka S/o Rathlavath Thara Singh, agted 39 years, Occ: LIC agent R/o H.No.1-5, Bommanpally Village, Achampet Mandal, Nagar kurnool Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel or residential house plot No.19, extent 211 Sq.yards, in Sy.No.287, situated within the limits of Achampet Village & Mandal, Nagarkurnool Dist. **bounded by: East:** 20Ft Road, **West:** Plot No.20, **North:** Plot No.18, **South:** 25 Ft. Road
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Panuganti Yella Swamy S/o Panuganti Bal Jangaiah, aged 37 years, Occ: Business, R/o H.No.5-3/C, Jeenukunta Village, Balmoor Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** Smt. Panuganti Srilatha W/o Yella Swamy, aged 34 years, Occ: House hold, R/o H.No.5-3/C, Jeenukunta Village, Balmoor Mandal, Nagarkurnool Dist., **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
House open plot bearing No.13, extent 133.33 Sq.yards, in sy.No.68/A, situated within the limits of Hajipur Village, Achampet Mandal, Nagarkurnool Dist., **bounded by: East:** 25 Ft. Road, **West:** Plot No.22, **North:** Plot No.12, **South:** Plot No.14.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Somisetty Laxminarayana S/o Kumaraswamy, aged 49 years, Occ: Business R/o Peddakothapally Village & Mandal, Nagar kurnool Dist., **Applicant / Borrower,** Somi setty Kalavathamma W/o Kumara swamy, aged 63 years, Occ: House hold R/o Peddakothapally Village & Mandal, Nagarkurnool Dist., **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY
All that the part & parcel of residential house plot extent 586.6 Sq.yards, in Sy.No.515/2, situated within the limits of Peddakothapally Village & Mandal, Nagarkurnool Dist., which is bounded as under: **East:** Plot of K.Narsimha, **West:** Open place of Vendor, **North:** Open place of P.Peddanna, **South:** Road.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kothapally Karunakar S/o Kothapally Sahadevudu, aged 33 years, Occ: Business, R/o Indrakal Village, Tandoor Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.3-4A/17 extent 354.61 Sq. yards, RCC ground floor plinth area 1410 Sq.fts., 1st floor 1410 Sq.fts., 2nd floor 720 Sq.fts., total RCC roof plinth area 3540 Sq.fts situated within the limits of Indrakal Village, Tadoor Mandal, Nagarkurnool Dist., **bounded by: East:** Open place of Buram Venkatesh, **West:** R& B road, **North:** R & B road, **South:** Land of R. Sreenaiah.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Giri Kotamma W/o Giri Kotaiah, aged 45 years, Occ: Business, R/o H.No.1-1, Thimmarasipally Village, Kalwakurthy Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** Giri Kotaiah S/o Ramaswamy, aged 46 years, Occ: Business, R/o H.No.1-1, Thimmarasipally Village, Kalwakurthy Mandal, Nagarkurnool Dist. **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that hte part & parcel of residential house plot No.3 extent 335 Sq.yards, in Sy.No.51, block No.12, situated within the limits of Vidyanagar Colony, Kalwakurthy Village & Mandal, Nagarkurnool Dist., **bounded by: East:** House of Anandam, **West:** House of Jagadeesh, **North:** Land of Malla Reddy, **South:** 24ft. Road.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Vemuganti Balaiah S/o V. Sailu, aged 47 years, Occ: Agriculture, R/o H.No.2-47, Laknaram Village, Telkapally Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of house plot, extent 196.33 Sq. yards, in Sy.No.352/4AA, situated within the limits of Laknaram Village, Telkapally Mandal, Nagarkurnool Dist., **bounded by: East:** Plot of B. Krishanaih, **West:** Plot of Venkataiah, **North:** 18 Ft. Road, **South:** Plot of V.Niranjan
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

విగ్రహ ప్రతిష్ఠకు ఉప్పలకు ఆహ్వానం

ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామస్తులు

కల్వకుర్తి, మే 27: మండలంలోని జంగారెడ్డిపల్లిలో జూన్ 2, 3, 4, 5 తేదీలలో నిర్వహించనున్న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. గ్రామస్తులు లింగారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, శ్రీధర్ పాల్గొన్నారు.

రైతు భరోసా విడుదల చేయాలి

కొల్లాపూర్, మే 27: కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి యాసంగి, ఖరీఫ్ పంట కాలం మారుతోంది కానీ రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మాత్రం నేరవేర్చడం లేదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలో రైతులు ఇప్పటికే వ్యవసాయ పనులు మొదలు పెట్టారు కానీ ప్రభుత్వం అందిస్తామని చెప్పిన రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో ఇంతవరకు పడలేదన్నారు. ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు.

ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

నమోదు చేస్తున్న ఏవో తనుజరాజు

చారకొండ, మే 27: కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి చేసుకోవాలని ఏవో తనుజరాజు అన్నారు. మండలంలోని జూపల్లిలో రైతువేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫార్మర్ రిజిస్ట్రీకి రైతు పట్టాదారు పుస్తకం, ఆధార్‌కార్డు లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తీసుకొని నమోదు చేయించాలని చెప్పారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏఈవో సుష్మ, రైతులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో యువతి అదృశ్యం

నాగర్ కర్నూల్ రూరల్, మే 27: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఓ యువతి అదృశ్యమైన సంఘటన చోటు చేసుకున్నది. నాగర్‌కర్నూల్ ఎస్సై వివరాల ప్రకారం.. పట్టణంలోని ఓ కాలనీకి చెందిన సుస్మిత (24)కు పెళ్లి చూపుల నిమిత్తం బంధువులు ఇంటికి వస్తున్నారని, సిద్ధంగా ఉండాలని తండ్రి, కుటుంబ సభ్యులు సూచించారు. తయారవుతానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదని పోలీస్‌స్టేషన్‌లో యువతి తండ్రి ఫిర్యాదు చేశారని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

పెండింగ్ బిల్లులు ఇవ్వమంటే అక్రమ అరెస్టులు చేస్తారా?

వెల్దండ, మే 27: పెండింగ్ బిల్లులు చెల్లించమని అడిగితే అక్రమంగా అరెస్టులు చేయడమేమిటని మండల బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం మండలంలో పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.12 వందల కోట్ల బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. బిల్లులు అడిగితే అరెస్టులు చేయడమేమిటని, అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. అరెస్ట్ అయినవారిలో సోమయ్య, అంజయ్య, మైసయ్య, బాలు, నిరంజన్, అశోక్, శేఖర్ తదితరులు ఉన్నారు.

వెల్దండ: మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు

ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి

• జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్

అచ్చంపేటరూరల్, మే 27 : వానకాలంలో డీలర్లు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్‌యార్డ్ ఆవరణలో మర్చెంట్ అసోసియేషన్ భవనంలోని డివిజన్‌లోని డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వానకాలం సీజన్‌లో మొదలుకావడం జరిగిందన్నారు. డీలర్లు ఎరువుల సరఫరా నిల్వల పరిస్థితులను అంచనావేసి తమకు అవసరమైన మేరకు సరఫరాదారులతో సమన్వయం చేసుకుంటు రైతులకు సమయానికి అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు కృష్ణయ్య, అనిల్‌కుమార్, నరేశ్, రమేశ్, మహేశ్‌కుమార్, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

83సర్వే నెంబర్‌లో పోడు భూమి పరిశీలన

సర్వే నెంబర్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో మాధవి

లింగాల, మే 27 : మండలంలోని రాయవరం గ్రామ శివారులోని 83 సర్వే నెంబర్ గల పోడు భూమిని మంగళవారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాధవి మాట్లాడుతూ 83 సర్వే నెంబర్‌లో దాదాపు 1398ఎకరాల 10గుంటల పోడు భూమిని రైతులు సాగు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ పాండునాయక్, ఎంఆర్ఐ అనిల్, సర్వేయర్ రాంబాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రదానం

అచ్చంపేట, మే 27: విద్యార్థులు లక్ష్యం పెట్టుకొని చదివితే విజయం సాధిస్తారని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని బీకేప్యాలెస్‌లో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా అవార్డులను ప్రదానం చేశారు. మున్సిపల్ పరిధిలో పదిలో 500మార్కులు దాటిన విద్యార్థులకు అప్పశివ జ్యూవెలర్స్ కౌన్సిలర్ అప్పశిల ఆధ్వర్యంలో 300మందికి ప్రతిభా అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, కాశన్నయాదవ్, నర్సయ్యయాదవ్, గౌరిశంకర్, మల్లేశ్, రామనాథం పాల్గొన్నారు.

విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే

తాడూరులో వర్షం

రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

తాడూరు, మే 27: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం రాత్రి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. రెండు మూడురోజుల నుంచి వర్షం పడడంతో రైతులు వర్షాకాలం పంటలు వేయడానికి వ్యవసాయ పొలాల్లో రైతులు ముమ్మరంగా పనుల్లో నిమగ్నమయ్యారు. కొన్ని గ్రామాల్లో వర్షం ఎక్కువగా పడడంతో చెరువు, కుంటల్లోకి వర్షపు నీరు వచ్చింది. నిరంతరం వర్షంకురవడంతో రైతులకు వ్యవసాయ పొలాలకు కూడా పనులు సాఫీగా జరగడం లేదని రైతులు అంటున్నారు.

ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

వెల్దండ, మే 27: ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, ఎలాంటి అక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పవని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఏవో శోభారాణి అన్నారు. మంగళవారం మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను వారు పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. తనిఖీల్లో భాగంగా డీలర్లకు స్టాక్ రిజిస్టర్‌లో ఎరువుల వివరాల నమోదు ఎప్పటికప్పుడు పొందుపర్చాలన్నారు. పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలు జరపాలన్నారు. కార్యక్రమంలో డీలర్లు తదితరులు ఉన్నారు.

ఆగ్రో కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఏవో

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

వేడుకరావుపల్లిలో బడిబాట నిర్వహిస్తున్న యూటీఎఫ్ నాయకులు

పెద్దకొత్తపల్లి, మే 27: విద్యార్థుల సంఖ్య లేక మూతపడుతున్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని వేడుకరావుపల్లిలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బడిఈడు పిల్లలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని భారీ ర్యాలీ నిర్వహించారు. మూతపడిన ప్రభుత్వ పాఠశాల పునరుద్ధరణ జరగాలంటే విద్యార్థుల సంఖ్య పెంచాలని, దీని కోసం గ్రామస్తులు కూడా సహకారం అందించాలన్నారు. అధ్యాపకులు కూడా ప్రత్యేక బాధ్యత తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడితే భవిష్యత్‌లో పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్య అందని ద్రాక్షలాగ మారుతోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మహేష్ బాబు, ఉపాధ్యక్షుడు రాజు, కోశాధికారి లక్ష్మీపతి, పవన్, కిరణ్, కార్తీక్, తిరుపతయ్య, సీఆర్‌పీలు రాము తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి: కిట్లు పంపిణీ చేస్తున్న ఉప్పల ట్రస్ట్ బృందం

గర్భిణులకు మెడికల్ కిట్ల పంపిణీ

కల్వకుర్తి, మే 27: మండలంలోని పంజుగులలో గర్భిణులకు మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్, మాజీ వార్డు సభ్యులు ఖాజా, రాములు, శ్యాం, రమేశ్, భాస్కర్, సలాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, మే 27: తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలన్నదే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ ఉద్దేశమని బీఆర్‌ఎస్ నాయకుడు సిద్ధగోని రమేశ్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని చెదురుపల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీల్లో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా గర్భిణులకు మెడికల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు, ట్రస్టు సభ్యుడు రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. తల్లి ఆరోగ్యంగా ఉన్నప్పుడే కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తాడని, తల్లి ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఊరిలో కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు, ఆశ వర్కర్లు ఉన్నారు.

జీలుగ విత్తనాలు పంపిణీ

పెద్దకొత్తపల్లి, మే 27: మండలంలోని కల్వకోలు, పెద్దకార్పాముల, ముష్టిపల్లి గ్రామాల్లో మంగళవారం ఏవో శిరీషా ఆధ్వర్యంలో రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీలుగా విత్తనాలతో రైతుల పంట పొలాలకు పచ్చి రొట్ట లభిస్తోందన్నారు. దీంతో పంటల దిగుబడి కూడా పెరుగుతోందన్నారు. జీలుగా విత్తనాలు కావాల్సిన రైతులు మండలంలోని రైతు వేదిక వద్ద ఏఈవోలను సంప్రదించి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమాలల్లో రైతులతో పాటు, ఆయా గ్రామాల ఏఈవోలు పాల్గొన్నారు.

రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ

నాగర్ కర్నూల్ రూరల్, మే 27: మండలంలోని పెద్దముద్దునూర్, మంతటి గ్రామాల రైతులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేనేపల్లి రమణారావు స్ప్రింక్లర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం స్ప్రింక్లర్లను అందిస్తుందని, రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో జగన్, వైస్ ఎంపీపీ జెట్టి నిర్మల, గ్రామాల ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

త్యాగ మూర్తి రమాబాయి అంబేద్కర్

నివాళులర్పిస్తున్న నాయకులు

తాడూరు, మే 27: దేశం కోసం తన బిడ్డలను కోల్పోయిన త్యాగ మూర్తి రమాబాయి అంబేద్కర్ అని భారత్ ముక్తి మోర్చా పార్లమెంట్ ఇన్‌చార్జి గడ్డం విజయ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాల్లో భారత్ ముక్తి మోర్చా, అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో రమాబాయి వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అచ్చంపేట స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్, అంబేడ్కర్ జాతర కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్, నాయకులు చింతపల్లి శివశంకర్, ప్రశాంత్, శేఖర్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

నాగర్ కర్నూల్ రూరల్, మే 27: బహుజన మేధావి పూలే, అంబేద్కర్ ఆశయ సాధకుడు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజుకు ఎంపీ మల్లు రవి ఆదివారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లో ఆయన సేవలను గుర్తించి జైభీం అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కవులు కళాకారులు, జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు ధర్మరాజును సన్మానించారు. కార్యక్రమంలో కవులు, కళాకారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

విజయవంతమైన వైద్యశిబిరం

తిమ్మాజిపేట, మే 27: మండల కేంద్రంలో హోలీ షాలేం చర్చి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. స్థానిక చర్చి ఆవరణలో నిర్వహించిన శిబిరంలో సంస్థ వైద్యులు వివిధ రకాల పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఉచితంగా కంటి అద్దాలు, మందులను పంపిణీ చేశారు. శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 419మంది వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో జయరాజ్, స్వామి, కుసుమ, రవి, రాకేశ్‌తో పాటు చర్చి పాస్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

మల్లన్న హుండీ లెక్కింపు

శ్రీశైలం, మే 27: శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి, అమ్మవార్ల హుండీ ఆదాయన్ని మంగళవారం లెక్కించారు. 28 రోజులుగా స్వామి అమ్మవార్లకు భక్తులు చెల్లించిన మొక్కులు కానుకలు నగదు రూపంలో రూ. 3.74కోట్ల ఆదాయంగా వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. నగదు 120గ్రాముల బంగారం, 4కేజీల 260గ్రాముల వెండి కానుకలుగా సమర్పించారు.

నెహ్రూకు ఘన నివాళి

అచ్చంపేట, మే 27 : అచ్చంపేటలో భారతదేశ తొలి ప్రధాని, భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని నిర్వహించారు. అచ్చంపేటలో పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, మాజీ ఎంపీపీ రామనాథం, పాలకేంద్రం చైర్మన్ నర్సయ్యయాదవ్, గౌరిశంకర్, మహబూబ్అలీ, గౌస్‌పాషా, జగదీశ్వర్, శ్రీనివాసచారి, లాలు యాదవ్, సీతారాంనాయక్ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, మే 27: మండలంలోని పాలెంలో మంగళవారం భారత మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను కొనియాడారు. రాములు, దశరథం గౌడ్ రామకృష్ణ, తిరుపతయ్య పాల్గొన్నారు.